క్లుప్తంగా

బాల్యవివాహాలపై అవగాహన



పెన్నహోబిలంలో ర్యాలీలో పాల్గొన్న నూతన వధూవరులు

ఉరవకొండ రూరల్: స్థానిక పెన్నహోబిలంలో రైడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ, ఆలయ అధికారులు బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తూ బుధవారం ర్యాలీ చేశారు. అక్షయ తృతీయ సందర్భంగా రైడ్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు భానుజ, సిబ్బంది అనిత, జయమ్మ ఆధ్వర్యంలోబాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. అధ్యక్షురాలు భానుజ మాట్లాడారు. పెన్నహోబిలం ఆలయ ఈఓ సాకేరమేష్‌బాబుతో కలిసి ఆలయంలో వధూవరులతో ర్యాలీ చేయించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు రబియాబేగం, షేక్షానుపల్లి కార్యదర్శి రాఘవేంద్ర, పోలీసులు పాల్గొన్నారు.

ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు

కూడేరు: ఆత్మహత్యలు చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ శ్రీదేవి అన్నారు. బుధవారం కూడేరులోని ఐసీడీఎస్ కార్యాలయంలో 'కిశోరి వికాసం'పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీడీపీఓ శ్రీదేవి మాట్లాడుతూ 15–17 ఏళ్ల అమ్మాయిలు ఏవిధంగా పెడదోవ పడతారు.., లైంగిక దాడులకు ఎలా గురవుతారో ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఏసీడీపీఓ ఎల్లమ్మ, సూపర్‌వైజర్లు అరుణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

మెయిన్స్ తేదీని మార్చాలి

రాయదుర్గంటౌన్: మే మొదటి వారంలో జరగనున్న ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను మార్చాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా అధ్యక్షుడు కావాలి కొత్రేష్ డిమాండ్ చేశారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులపై విద్యాపరమైన, భావోద్వేగ ఒత్తిడిని ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులలో చాలా మంది సివిల్ సర్వీసెస్ పరీక్షపై దృష్టి పెడుతారన్నారు. ఇలాంటి తరుణంలో పరీక్షల మధ్య కేవలం 15 రోజుల వ్యత్యాసం ఉందన్నారు. దీంతో ఏపీపీఎస్సీ మెయిన్స్ ఈ ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్‌కు వాయిదా వేస్తే తొలుత యూపీఎస్సీ ప్రిలిమ్స్, మెయిన్స్‌పై దృష్టి పెట్టేందుకు సాధ్యమవుతుందన్నారు.

అక్షయ తృతీయ సందడి

రాయదుర్గంటౌన్: ఆల్‌టైం రికార్డు స్థాయిలో పెరుగుతున్న బంగారం ధరలు అక్షయ తృతీయపై ప్రభావం చూపింది. బుధవారం అక్షయ తృతీయను పురస్కరించుకొని పట్టణంలోని బంగారు దుకాణాల్లో సందడి నెలకొంది. గతేడాదితో పోలిస్తే బంగారం ధర పెరగడంతో ఆశించిన మేర కొనుగోళ్లు లేవని జువెలరీ అసోసియేషన్ సెక్రటరీ హరూన్ తెలిపారు. గతేడాది పసిడి ఆర్నమెంట్ ధర రూ.66,200 వేలు ఉండగా, ప్రస్తుతం రూ.91,300 పలికింది. 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ.97,800 వేలు పలుకుతుండగా గతేడాది రూ.73 వేలు పలకింది. అక్షయ తృతీయ రోజు కొద్దిగైనా బంగారం కొనుగోలు చేస్తే శుభం జరుగుతుందనే విశ్వాసంతో కొద్దొగొప్పో కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపారు.

రాయంపల్లి ఘటనపై నిరసన



అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు

కళ్యాణదుర్గం: రాయదుర్గం మండలం రాయంపల్లి ఘటనపై ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు నిరసన తెలియజేశారు. బుధవారం కళ్యాణదుర్గంలోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేశారు. ఎస్సీ,ఎస్టీ జేఏసీ తాలూకా అధ్యక్షుడు చెలిమప్ప, జిల్లా జేఏసీ నాయకులు దొణతిమ్మప్ప, వెంకటేశులు, మధు, వన్నూరుస్వామి, మహదేవప్ప, వెంకటేశులు, రమేష్, తిప్పేసి, రామాంజినేయులు, బాబు నిరసనలో పాల్గొన్నారు. చెలిమప్ప మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతి రోజున అగ్రకులానికి చెందిన కొందరు రాయంపల్లిలో అంబేడ్కర్ కాలనీ పేరుతో బోర్డు ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నారన్నారు. దీనిపై ఆర్డీఓ, రాయదుర్గం సీఐ, తహసీల్దార్‌లకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు.

నయాజ్ సేవలు మరువలేనివి



తహసీల్దార్ నయాజ్ అహ్మద్‌ను సన్మానిస్తున్న గుంతకల్లు ఆర్డీఓ, తదితరులు

ఉరవకొండ (వజ్రకరూరు): వజ్రకరూరు తహసీల్దార్ నయాజ్ అహ్మద్ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం వజ్రకరూరులోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో తహసీల్దార్ నయాజ్ అహ్మద్, గంజికుంట వీఆర్‌ఓ తిమ్మప్ప ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఎంఈఓ ఎర్రిస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహసీల్దార్, వీఆర్‌ఓలను సన్మానించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ తహసీల్దార్ నయాజ్ అహ్మద్ విధి నిర్వహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించారన్నారు. పీఆర్ ఎస్‌ఈ అస్లాం బాషా, తహసీల్దార్‌లు, సర్పంచ్‌లు సోమశేఖర్ రెడ్డి, మోనాలీసా, మల్లెల జగదీష్, డీటీలు నరేష్ కుమార్, కేశవరెడ్డి, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

దుర్గానికి తలమానికం.. ప్రసన్న వేంకటరమణుడు

- 10 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు
- విశిష్ట సంప్రదాయంతో 15న కల్యాణోత్సవం
- 17న బ్రహ్మ రథోత్సవం



శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటరమణ స్వామి మూలవిరాట్



రాయదుర్గంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ గోపురం



లక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవ దృశ్యం

రాయదుర్గంటౌన్: ప్రాచీన చరిత్ర గల రాయదుర్గం కోటలో వెలసిన కలియుగ దైవం ప్రసన్న వేంకటరమణస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి కె.నరసింహారెడ్డి తెలిపారు. వందేళ్ల నుంచి కొనసాగుతున్న విశిష్ట సంప్రదాయంలో భాగంగా ముఖ్య ఘట్టం 15న తొమ్మిదేళ్ల బాలికతో శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. అలాగే 17న శ్రీవారి బ్రహ్మ రథోత్సవం జరగనుంది. పది రోజుల పాటు జరిగే శ్రీవారి ఉత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లూ పూర్తి చేస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు.

శ్రీవారి ఉత్సవ కార్యక్రమాలు:

ప్రసన్న వేంకటరమణస్వామి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 10న కలశస్థాపన, రక్షాబంధనం, 11న ధ్వజారోహణ, సింహ వాహనోత్సవం, 12న సూర్యప్రభ వాహనం, 13న శ్రీవారి శేష వాహనోత్సవం, 14న హనమద్ వాహనం, 15న కల్యాణోత్సవం, గరుడ వాహనోత్సవం, 16న గజేంద్ర వాహనం, 17న ఉదయం మడుగుతేరు, సాయంత్రం బ్రహ్మ రథోత్సవం, 18న పార్వేట ఉత్సవం, అశ్వ వాహనం, బాణాసంచా వేడుక, 19న వసంతోత్సవం, మయూర వాహనం, 20న సప్త ప్రాకారోత్సవం, శయనోత్సవ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయి.

ఆలయ చరిత్ర ఇదీ..

రాయదుర్గంలో తలమానికమైన ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని 16వ శతాబ్దంలో కంచి కోదండ రామాచార్యులు నిర్మించినట్లు చరిత్ర చెప్తోంది. ఈ చారిత్రాత్మక ఆలయంలో ప్రతిష్ఠింపబడిన వేంకటరమణస్వామి పట్టణ ప్రజల ఆరాధ్య దైవంగా అశేష భక్తుల చేత విశేష నిత్య పూజలందుకుంటూ రాయదుర్గానికే ప్రఖ్యాతిగాంచింది. పూర్వం విజయనగర సామ్రాజ్యంలో అంతర్భాగమైన రాయదుర్గం కోటను వెంకటపతి నాయుడు పాలించే సమయంలో ఒక నాడు ఆయన సైన్యంతో వేట నిమిత్తం విచ్చేసి ఇక్కడ గుడారాన్ని ఏర్పాటు చేసుకున్నాడు. వేట బడలికతతో ఆదమరిచి నిద్రిస్తుండగా అతన్ని ఎవరో వీపు తట్టి లేపినట్లు ఈ ప్రాంతంలో లక్ష్మీపద్మావతి వేంకటేశ్వర విగ్రహాలు ఉన్నట్లు కల వచ్చింది. ఉషోదయమైన తర్వాత ఈ విషయం అతడు తన పరివారానికి తెలిపాడు. విగ్రహాలు ఏ ప్రాంతంలో ఉన్నాయో తెలపాల్సిందిగా ప్రార్థిస్తూ మరుసటి రోజు రాజు నిదురించగా 'నీవు ఉన్న గుడారం కిందనే మేమున్నాం, మమ్ములను ఇచ్చట ప్రతిష్ఠించమని' స్వామి వారు కలలో చెప్పారట. ఆ తర్వాత ఆయన విగ్రహాలను వెలికితీయించి, ఓ శుభమూహూర్తాన ప్రతిష్ఠించి ఇక్కడ ఆలయాన్ని నిర్మించినట్లు ప్రతీతి.

వైభవంగా లక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని లక్ష్మీబజార్‌లో వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణోత్సవం, రథోత్సవ కార్యక్రమాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 11.40 గంటల నుంచి 12.40 గంటల వరకు లభిజిన్ లగ్నంలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించారు. అంతకుముందు ఉదయం స్వామికి సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం, పుష్ప అలంకరణ, తీర్థప్రసాద వినియోగం జరిగింది. కల్యాణోత్సవం అనంతరం సాయంత్రం స్వామి వారి రథోత్సవాన్ని (గరుడసేవ) భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీవారి ఊంజల్ సేవ, అష్టావధాన సేవ, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం జరిగింది.

పోలేరమ్మ జాతర



పోలేరమ్మ జాతరకు హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉమా, నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: కంబదూరు మండల పరిధిలోని ఒంటారెడ్డిపల్లిలో బుధవారం పోలేరమ్మ జాతర ఘనంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమా మహేశ్వరనాయుడు, పార్టీ నాయకులు హాజరయ్యారు. మండల కన్వీనర్ హనుమంతురాయుడు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి తలారి సత్తి, ప్రధాన కార్యదర్శి అనంద్, మాజీ మండల కన్వీనర్ నారప్ప, మాజీ ఆలయ ధర్మకర్త మల్లారి వెంకటేశులు, నాయకులు దొడగట్ట నారాయణ, ప్రసాద్, అనిల్, గంగాధర్,అంజి, ఓబులేష్ , మారుతి, వంశీ, వెంకి, పాల్గొన్నారు.

కుందుర్పి: స్థానిక ఎంపీపీ నాగరాజు సోదరుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కరియన్న కుమారుడు బాబు వివాహ వేడుకలో పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వరనాయుడు బుధవారం పాల్గొన్నారు. వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దొడగట్ట నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి తలారి సత్తెప్ప, మాజీ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ పాలాక్షి, సర్పంచులు వన్నూర్‌రెడ్డి, బొమ్మయ్య, జగన్, ఐటీ వింగ్ డివిజన్ అధ్యక్షుడు మరిస్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, మండల కన్వీనర్ హనుమంతరాయుడు, ఎంపీటీసీ మమత,ఈ,రాము, పర్వతనేని మంజు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ముగిసిన అక్కదేవతల జాతర



ప్రత్యేక అలంకరణలో అక్కదేవతలు

కూడేరు: అక్క దేవతల్లారా..వర్షాలు బాగా కురిపించి గ్రామం సుభిక్షంగా ఉండేలా చూడండి తల్లీ అంటూ పి.నారాయపురం గ్రామస్తులు వేడుకున్నారు. ఈ నెల 26న ప్రారంభమైన అక్క దేవతల జాతర బుధవారం వసంతోత్సవంతో ముగిసింది. ఆలయ అర్చకులు అక్కదేవతలకు వెండి ఆభరణాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు చేశారు. పన్నేరపు బండ్లను ఆలయం చుట్టూ తిప్పారు. మహిళలు పసుపు, కుంకుమ నీళ్లతో ఉత్సాహంగా వసంతోత్సవం జరుపుకున్నారు.

వైభవంగా సీతారామాంజనేయుల విగ్రహ ప్రతిష్ట



మెట్టు గోవిందరెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు



పూజలు చేయిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

కణేకల్లు: మండలంలోని సొల్లాపురంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బుధవారం సీతారామాంజనేయుల విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. బుధవారం వేకువ జామున సీతారామాంజనేయ విగ్రహాలకు ప్రాణప్రతిష్ట చేశారు. అనంతరం జ్వాలా దర్శనం, కుష్మాండబలి పూజ తర్వాత సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మెట్టు గోవిందరెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ డి.పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, కార్యదర్శి పాటిల్ చెన్నకేశవరెడ్డి, కోశాధికారి పాటిల్ నాగిరెడ్డి, మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేడుకల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి ఆదిసద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషారాణి, వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఆర్‌కే బద్రీ మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, స్థానిక నేతలు ప్రకాష్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, సోమలింగారెడ్డి, శ్రీధర్, కోకుర్తి జయరామిరెడ్డి, సర్పంచులు బోయ రవి, కోకుర్తి భాస్కర్‌రెడ్డి, ఫణీంద్ర, జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: నేత్రపల్లిలో భీమరెడ్డి, ఎన్‌కే దొడ్డిలో చిత్తయ్య,వీరేశ్‌ల నూతన గృహాల ప్రారంభోత్సవానికి వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. బేలోడు గ్రామంలో పూలకుంట గోవిందప్ప కూతురు లక్ష్మీ, రమేష్‌ల వివాహానికి, బేలోడు గ్రామంలో మల్లికార్జున కూతురు భువనేశ్వరి, అనిల్‌కుమార్ వివాహానికి, బీటీపీ గ్రామంలో హనుమంతప్ప కుమార్తె జ్యోతి, దాది మహేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆర్టీ లక్ష్మీకాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, సర్పంచ్ ఉమేష్, వైస్ సర్పంచ్ రామాంజినేయులు, నాయకులు ఈరన్న, సిద్దప్ప, మురళీమోహన్‌రెడ్డి, బోర్‌వెల్ ఆనందరెడ్డి, కేశవరెడ్డి, సురేష్, రాజు, బీటీపీ గోవిందు, మోహన్‌రెడ్డి, జిన్నా తిప్పారెడ్డి పాల్గొన్నారు.

కూటమి వైఫల్యాలను ఎండగడదాం

రాయదుర్గంటౌన్: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదామని వైఎస్సార్‌సీపీ రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన్ను తన క్యాంపు కార్యాలయంలో పార్టీ అనుబంధ కమిటీలో చోటు దక్కించుకున్న తాశ బషీర్ అహ్మద్ పార్టీ నాయకులతో కలిసి సన్మానించారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ జిల్లా అనుబంధ కమిటీల్లో నియోజకవర్గం నుంచి ఎంపికైన వారందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. గతంలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేసిన మంచిని, సూపర్ సిక్స్ పేరుతో చంద్రబాబు మోసం, వంచనను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మేకల శ్రీనివాసులు, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివకుమార్, వార్డు ఇన్‌చార్జ్‌లు గౌని శ్రీరామిరెడ్డి, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సులభంగా భవన నిర్మాణ అనుమతులు

రాయదుర్గంటౌన్: భవన నిర్మాణ అనుమతులు సులభంగా పొందేలా ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం మాట్లాడారు. పురపాలక సంఘంలోని ప్రజలు లైసెన్సు పొందిన లైసెన్సు టెక్నికల్ పర్సన్లు లేదా సర్వేయర్ ఇంజనీర్ల ద్వారా గ్రామ కంఠం, అనుమతి పొందిన లేఅవుట్లు, సర్క్యులేషన్ ప్యాట్రన్స్ మంజూరు అయిన ప్రాంతాల్లో నివాసం కోసం భవన నిర్మాణ అనుమతులు స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించి, సులభంగా వేగంగా, అత్యంత పారదర్శకంగా పొందాలన్నారు. అవసరమైతే హెల్ప్ డెస్క్ నంబర్ 9502852683లో సంప్రదించాలని కోరారు.

దరఖాస్తు చేసుకోండి : ఐటీఐ సివిల్, డిప్లమో సివిల్, బీటెక్ సివిల్ పూర్తి చేసిన అభ్యర్థులు లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్, ఇంజనీర్ల లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డి కోరారు. నేరుగా మున్సిపల్ కార్యాలయంలో గాని లేదా ఏపీఓబీపీఎస్/ఏపీడీపీఎంఎస్ పోర్టల్ ద్వారా గాని దరఖాస్తు చేసుకొని లైసెన్స్ పొందొచ్చన్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం



ఆవులెన్నలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న తహసీల్దార్ షర్మిళ

రాయదుర్గంటౌన్: పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ నాగరాజు, అర్బన్ సీఐ జయానాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చదంలో అర్బన్ సీఐ జయానాయక్, బీఎన్ హళ్లిలో తహసీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామ రచ్చకట్ట వద్ద ప్రజలను సమావేశ పరిచి, పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ప్రజలకు ఎస్సీ, ఎస్టీ చట్టం, పోక్సో చట్టం, సైబర్ సెక్యూరిటీపై అవగాహన, రోడ్డు ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాలను దుర్వినియోగం చేయొద్దు

బొమ్మనహాళ్/బెళుగుప్ప: ఎస్సీ,ఎస్టీ చట్టాలను ఎవరూ దుర్వినియోగం చేయరాదని తహసీల్దార్ షర్మిళ తెలిపారు. బుధవారం మండలంలోని ఆవులెన్న దళిత కాలనీలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎస్ఐ శివ, అధికారులతో కలిసి పౌరహక్కుల పరిరక్షణ దినోత్సవం, ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు, కక్షలకు పోకుండా ప్రశాంత జీవనం సాగించాలన్నారు. గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించుకుని గ్రామాభివృద్ధికి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో వీఆర్‌ఓ వెన్నెల, గ్రామస్తులు వెంకటస్వామి, తిప్పయ్య, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని గరుడాపురం గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా ఆర్డీటీ పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలు తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐ యువరాజ్, డిప్యూటీ తహసిల్దార్ కుళ్లాయప్ప, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దరఖాస్తుల ఆహ్వానం

ఉరవకొండ: ఉరవకొండ కేజీబీవీలో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల3లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ ఈశ్వరప్ప బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఉచిత ఉపకరణాల పంపిణీ

రాయదుర్గంటౌన్: 15 మంది దివ్యాంగ విద్యార్థులకు ఏపీ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఉపకరణాలను పంపిణీ చేసినట్లు కేంద్రం ఉపాధ్యాయుడు శశిధర్ బుధవారం తెలిపారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లా సహిత విద్యా విభాగం కోఆర్డినేటర్ పెద్దయ్య పంపిణీ చేశారన్నారు.

నేటి నుంచి ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు

ఉరవకొండ: స్థానిక ఎస్‌కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ (డీఎస్ఏ) సహకారంతో గురువారం నుంచి 30 రోజుల పాటు ఉచిత వేసవి శిక్షణ శిబిరాలు ప్రారంభమవుతాయని సీనియర్ క్రీడాకారులు జయకృష్ణ, సురేష్, దేవిశ్రీప్రసాద్, ఉమర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్‌లలో తర్ఫీదు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 6 నుంచి 8 గంటలు, సాయంత్రం 4.30 నుంచి 6.30 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

నలుగురు సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి

రాయదుర్గంటౌన్: రాయదుర్గం పురపాలక సంఘం కార్యాలయంలో పనిచేస్తున్న నలుగురు సీనియర్ అసిస్టెంట్లకు మేనేజర్లుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు పురపాలక శాఖ సీడీఎంఏ నుంచి ఉత్తర్వులు అందినట్లు కార్యాలయ వర్గాలు తెలిపాయి. స్థానిక పురపాలక సంఘంలో చాలా కాలంగా మేనేజర్ పోస్టు ఖాళీగా ఉండడంతో ఇక్కడ పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఆర్‌కే కిశోర్‌బాబును నియమించారు. సీనియర్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న వెంకటరమణను పెనుకొండ మున్సిపల్ కార్యాలయ మేనేజర్‌గా, సత్యనారాయణను కుప్పం మున్సిపాలిటీకి, చంద్రమౌళిని పల్నాడు మున్సిపాలిటీకి పదోన్నతులపై బదిలీ చేశారు. మంగళవారం ఉత్తర్వులు అందుకున్న వీరిని కమిషనర్ రిలీవ్ చేయాల్సి ఉంది.

వాహనాల వేలం

శెట్టూరు: శెట్టూరు, బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్‌ల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నరేంద్రకుమార్ తెలిపారు. ఈనెల 2న బ్రహ్మసముద్రం పోలీస్ స్టేషన్లలో వేలం పాట ఉంటుందని తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ఓ సరోజమ్మ



కూడేరు: కూడేరు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్ఓ)గా సరోజమ్మను నియమించారు. బుధవారం ఈమె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఈమె నార్పల మండలంలో పబ్లిక్ హెల్త్ నర్సుగా పని చేస్తూ పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ సీహెచ్ఓగా పని చేస్తున్న వరలక్ష్మి ఉద్యోగ విరమణ చేశారు.

వినాయక ఆలయ వార్షికోత్సవం

ఉరవకొండ: స్థానిక మల్లేశ్వరస్వామి ఆలయం సమీపంలోని వినాయక ఆలయ 25వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అభిషేకం, మహామంగళహారతి, దీక్షా హోమం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తిని ఊరేగించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

'దుర్గం' వాసులకు అంబేడ్కర్ సేవా పురస్కారం

రాయదుర్గంటౌన్: రాయదుర్గంలో స్వచ్ఛంద సేవాసంస్థ చేంజ్ ఫర్ సొసైటీ టీమ్ సేవలు గుర్తించి కేపీదొడ్డికి చెందిన రోజా, రాయదుర్గానికి చెందిన భారతిని దళిత హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో అంబేడ్కర్ సేవా పురస్కారాలతో సత్కరించారు. బుధవారం మడకశిరలో జరిగిన అంబేడ్కర్ జయంతి వారోత్సవాల్లో భాగంగా వారిని సన్మానించారు.

ఆర్‌డీటీ సేవలు కొనసాగించాలి



రూపానాయక్ తండాలో ఫాదర్‌ఫెర్రర్ చిత్రపటాన్ని ఊరేగిస్తున్న గిరిజనులు

ఉరవకొండ: ఆర్డీటీ సేవలను అడ్డుకోవడం సరికాదని బంజారా సంఘం జాతీయ నేత ఎస్‌కే కేశవానాయక్ అన్నారు. బుధవారం వజ్రకరూరు మండలంలోని పలు గిరిజన తండాల్లో సేవ్ ఆర్‌డీటీ, సేవ్ అనంత కార్యక్రమం పేరుతో ర్యాలీలు చేశారు. రూపానాయక్ తండాలో జరిగిన సమావేశంలో బంజారా సంఘం జాతీయ నేత ఎస్‌కే కేశవానాయక్ మాట్లాడారు. ఆర్డీటీ సేవా కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదన్నారు. బంజారా సంఘం నాయకులు దాసు నాయక్,రామక్క సోనిబాయి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బసవేశ్వరస్వామి జయంతి



పూజల్లో పాల్గొన్న ఉత్తరాధికారి కరిబసవ రాజేంద్రస్వామి



పాలబావి వద్ద ఉచిత వివాహం జరిపించిన దృశ్యం



కణేకల్లులో ఊరేగింపుతో ఆలయానికొస్తున్న వీరశైవులు

ఉరవకొండ: లింగాయత్ ధర్మ స్థాపకుడు, సాంఘిక విప్లవకారుడు, విశ్వగురు మహాత్మ బసవేశ్వరస్వామి 894వ జయంతి ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉరవకొండలో పాత గాంధీచౌక్ వద్ద ఉన్న పురాతన బసవేశ్వరస్వామి ఆలయంలో జయంతి వేడుకలు వీరశైవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం ప్రతినిధులు పొల్తూరు శంకర్, సుధాకర్‌రెడ్డి, రాజశేఖర్, తిప్పేస్వామి, పాండు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవరాజేంద్రస్వామి హాజరయ్యారు. అనంతరం ఉత్తరాధికారి ఆధ్వర్యంలో బసవేశ్వరస్వామి మూలవిరాట్‌కు విశేష, పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు.

వజ్రకరూరు తహసీల్దార్ కార్యాలయంలో..:

వజ్రకరూరు తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ఘనంగా బసవ జయంతి వేడుకలు నిర్వహించారు. తహసీల్దార్ నయాజ్‌బాషా, డీటీ నరేష్ ఆధ్వర్యంలో బసవేశ్వరస్వామి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. భారత సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత, లింగాయత్ యువ నాయకుడు ఎంపీ మల్లికార్జున, విశ్రాంత ఎంపీహెచ్ఓ హాజీ పట్నా ఖాజాపీరా, సామాజిక కార్యకర్త బెంజ్‌మెన్, మీసేవ నిర్వాహకులు శ్రీనాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కణేకల్లు: కణేకల్లులో బుధవారం బసవ జయంతి వేడుకలను వీరశైవులు ఘనంగా జరుపుకున్నారు. శివారులోని వేదవతి హగిరి నుండి పవిత్రమైన గంగినీరును మేళతాళాల నడుమ బసవేశ్వరస్వామి ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. వీరభద్రుడి వేషధారణలో ఉన్న వ్యక్తి చేసిన వీరగాసే నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయంలో బసవేశ్వరుడికి వేదవతి హగిరి నుంచి తెచ్చిన గంగాజలంతో అభిషేకం చేశారు. రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం పూజలు జరిపించారు.

వైభవంగా బసవేశ్వర స్వామి జయంతి

రాయదుర్గంటౌన్: పట్టణంలోని 28వ వార్డులోని పాలబావి వద్ద వెలసిన కల్యాణ బసవేశ్వరస్వామి ఆలయం, కోటలో వెలసిన బసవేశ్వరస్వామి ఆలయాల్లో బుధవారం బసవ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం నుంచి స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గణపతి, రుద్ర, నవగ్రహ హోమాలు నిర్వహించారు. స్థానిక పాలబావి వద్ద గల కళ్యాణ బసవేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ పెద్దలు పొరాళ్ల ఉమాపతి, కంబ్లి రాజశేఖర్, మెకానిక్ మంజు, మాంతా శ్రీనివాసులు, టంకశాల హనుమంతు ఆధ్వర్యంలో రెండు పేద జంటలకు ఉచిత సామూహిక వివాహం జరిపించారు. కోటలోని బసవేశ్వరస్వామి చిత్రపటాన్ని సాయంత్రం వీరశైవ లింగాయత్ సంఘం ఆధ్వర్యంలో ఊరేగించారు.

సారా స్థావరాలపై దాడులు

ఉరవకొండ (వజ్రకరూరు): వజ్రకరూరు మండలంలోని వెంకటాంపల్లి పెద్ద తండా, చిన్న తండాల్లో సారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు బుధవారం దాడులు చేశారు. గుంతకల్లు ఎక్సైజ్ సీఐ శివసాగర్ ఆధ్వర్యంలో గిరిజన తండాల్లో దాడులు చేసి, 300 లీటర్ల బెల్లపు ఊటను పారబోశారు. 200 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జయనాథ్‌రెడ్డి, ఎస్ఐలు వెంకటేశం, సుశీల, సత్యనారాయణ, హెచ్‌సీ మధుసూదన్‌రెడ్డి, రమేష్, పీసీ బాబ్జీ, మారుతి, మంజువాణి పాల్గొన్నారు.